జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక





ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064 -104

Anti-Corruption Bureau, Telangana State

అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం

రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034

ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126

ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in



శని వారం 26.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-33 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


# ప్రజల పాలిట అధిక చార్జీల శాపం

## పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీల పెంపుపై కాంగ్రెస్ నిరసనల పర్వం



మహిళా కాంగ్రెస్ ఆద్వర్యంలో తెలంగాణ బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించే యత్నం, అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** డిజిల్, పిట్రోల్, గ్యాస్, విద్యుత్ చార్జీల పెంపుదల ప్రజలకు అధిక భారమని మహిళా కాంగ్రెస్ ఆద్వర్యంలో శుక్రవారం బీజేపీ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమై ముట్టడి కార్యక్రమాన్ని కట్టడి చేశారు. ఈ సందర్భంగా సునీతారావ్ మాట్లాడుతూ.. పజలపై విపరీతంగా ధరల భారం (మిగతా 3వ పేజీలో)

- పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపులను నిరసిస్తూ మహిళ కాంగ్రెస్ ఆద్వర్యంలో నాంపల్లి లోని బీజేపీ కార్యాలయం ముట్టడి...
- మహిళ కాంగ్రెస్ చైర్మన్ సునీతారావ్ తో పాటు మహిళల అరెస్ట్..
- మహిళలు ఆటోలలో వచ్చి బీజేపీ ఆఫీస్ లోని దూసుకెళ్లేందుకు యత్నం..
- అడ్డుకొని మహిళ నాయకులను అరెస్ట్.. చేసిన పోలీసులు.
- ట్రాన్స్‌కో కార్యాలయం ముందు ఎన్ఎస్‌యూఐ ధర్నా

2



విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ట్రాన్స్ కో కార్యాలయాన్ని ముట్టడించిన తెలంగాణ ఎన్ఎస్‌యూఐ, చిత్రంలో బల్మూరి వెంకట్

## నేడు ఆప్ సౌత్ ఇండియా ఇంచార్జి సోమనాథ్ భారతి తెలంగాణకు రాక

తెలంగాణ ఆప్ సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ ఇందిరా శోభన్ ఆధ్వర్యంలో

పంజాబ్ గ్రాండ్ విక్టరీ కార్యక్రమం



**హైదరాబాద్, 25 మార్చి (అక్షర వెలుగు):** ఆప్ తెలంగాణ నిర్వహించే పంజాబ్ గ్రాండ్ విక్టరీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మాలవీయ నగర్ ఎమ్మెల్యే, సౌత్ ఇండియా ఇంచార్జి సోమనాథ్ భారతి నేడు హైదరాబాదుకు రానున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సెర్చ్ కమిటీ చైర్పర్సన్ ఇందిరా శోభన్ మాట్లాడుతూ పంజాబ్ గ్రాండ్ విక్టరీ కార్యక్రమానికి సోమనాథ్ భారతి ఉదయం 11 గంటల 30 నిమిషాలకు శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలుకుతారని, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## గుజరాత్ ఎన్నికలపై పికె నజర్

కాంగ్రెస్ పక్షాన పనిచేసేందుకు అంగీకారం

**న్యూఢిల్లీ, మార్చి 25 (అక్షర వెలుగు):** 'మిషన్ ఇన్ గుజరాత్'పై కాంగ్రెస్ దృష్టిసారించింది. ఈ ఏడాది చివరలో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ రంగం దిగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రశాంత్ కిషోర్ కాంగ్రెస్ (మిగతా 2వ పేజీలో)

# దర్జాగా ఇసుక దళారుల దందా

## ఎమ్మార్వోకు తెలువదు... పైనుంచి అనుమతి... అది ఎలా!




- గతంలో మునుగోడు రీచ్‌పై తెగబడ్డ దళారులు
- పలివెలలో కొత్త ఇసుక రీచ్
- టీఎస్ఎండీసీ అనుమతులపై డౌట్ !
- ఎంత విస్తీరణంలో అనుమతులు లభించాయి ?
- ఎమ్మార్వోకు తెలియకుండా అనుమతులు ఎలా వచ్చాయి ?
- రీచ్ ఏర్పాటుతో బోరు బావులు ఎండిపోయే ప్రమాదం
- ఇసుక క్వారీపై రైతుల ఆందోళన
- అనుమతులు ఉన్నాయంటూ ఇసుక రీచ్ ఏర్పాటు
- అనుమతులపై పలు అనుమానాలు
- ఎన్ని హెక్టార్లలో అనుమతులు ఉన్నాయే తెలియని వైనం
- ప్రభుత్వ పెద్దల హస్తం ఉందా ?

అక్షర వెలుగు — పూర్తి వివరాలతో మరో సంచికలో....

### పలివెలలో ఇసుక మాఫియా తిష్ట

అనుమతులపై డౌట్...

తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ అనుమతులు, స్థానిక ఎమ్మార్వోకు తెలువకుండా పై అధికారులు అనుమతులు ఎలా ఇస్తారు అని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఇసుక తరలించడాన్ని నిలిపివేయాలని ఎమ్మార్వోకు వినతి

చర్యలు తీసుకోవాలని పలివెల వార్డ్ మెంబర్ ఆనగంటి కృష్ణ పిర్యాధు




**మునుగోడు, మార్చి 25 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం పలివెల గ్రామంలో, నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ వెంటనే ఆపాలని ఎమ్మార్వో జకర్తి శ్రీనివాసుకి వినతి పత్రం అందజేశారు పలివెల వార్డ్ మెంబర్ ఆనగంటి కృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలివెల గ్రామంలో అక్రమంగా ఇసుకను ............

3

# బ్యాంకుల తీరుతో సామాన్యులకు కష్టాలు

కస్టమర్లకు చేరువయ్యే యత్నాలు మృగ్యం

ఆన్‌లైన లావాదేవీలు పెరిగినా ఛార్జీల మోత




**న్యూఢిల్లీ, మార్చి 25 (అక్షర వెలుగు):** దేశంలో బ్యాంకింగ్ రంగ సేవలు రానురాను పేదలకు దూరం అవుతున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా సర్వీస్ ఛార్జీలు, ఇతరత్రా ఛార్జీల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నాయి. ఎటిఎంల సేవలను పరిమితం చేశాయి. సామాన్యులను ప్రోత్సహించే విధానాలను పక్కనపెట్టాయి. దీనికి తోడు అనేక రకాల ఛార్జీలతో వినియోగదారులను చికాకు పరుస్తున్నాయి. ఇకపోతే యూనియన్ బ్యాంకులో ఆంధ్రా బ్యాంక్, కార్పోరేషన్ బ్యాంకుల విలీనం పూర్తయి ఏడాది కావస్తున్న విలీన సమస్యలు తొలగలేదు. కస్టమర్లకు ఇంకా గందరగోళం తప్పడం లేదు. సమీపం బ్యాంకుల విలీనం వల్ల ఖాతాదారుల సంఖ్యపెరిగి సేవలు ఆలస్యం అవుతున్నాయి. చెక్కుబుక్కులు, ఎటిఎం సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. వీటిని పట్టించుకునేందుకు బ్రాంచిల్లో అధికారులు శ్రద్ధ చూపడం లేదు. ఈ క్రమంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (మిగతా 2వ పేజీలో)




భారీ అంచనాల మధ్య విడుదలైన

# ఆర్ఆర్ఆర్

థియేట్లర వద్ద అభిమానుల హంగామా ♦ బాణాసంచా కాల్చి సందడి చేసిన ప్రేక్షకులు

**హైదరాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలతో 'ఆర్ఆర్ఆర్' సినిమా శుక్రవారం విడుదలైంది. ఊహకందని అంచనాలతో విడుదలైన 'ఆర్ఆర్ఆర్' సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. దర్శకుడు రాజమౌళి స్వాతంత్ర్యం రాకముందు జరిగిన కథతో ఈ సినిమాను తెరకెక్కించగా.. ఎన్టీఆర్, చరణ్ ల యాక్టింగ్ (మిగతా 2వ పేజీలో)

## ఏవియేషన్ షోను ప్రారంభించిన జ్యోతిరాదిత్య

హైదరాబాద్‌కు గర్వకారణమన్న మంత్రి వేముల



**హైదరాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** వింగ్స్ ఇండియా పేరుతో నిర్వహిస్తున్న ఏషియన్ బిగ్గెస్ట్ ఏవియేషన్ ఎక్స్‌పోను పౌరవిమాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు సివిల్ ఏవియేషన్ సెక్రటరీ రాజీవ్ బన్సల్, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు. సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా ఎక్స్ పో గురువారమే ప్రారంభమైంది. అయితే అధికారికంగా శుక్రవారం జ్యోతిరాదిత్య ప్రారంభించారు. ఈ నెల 27 వరకు వింగ్స్ ఇండియా ఎక్స్ పో కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎయిరో స్పేస్ తయారీ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతున్నదని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఏవియేషన్ షోకు ఆతిథ్యమివ్వడం హైదరాబాద్‌కు గర్వకారణమన్నారు. ఏవియేషన్, ఏరోస్పేస్ సెక్టార్లు రాష్ట్రానికి ప్రాధాన్య రంగాలని ఆయన చెప్పారు. హైదరాబాద్ బేగంపేటలో జరుగుతున్న ఏవియేషన్ షోలో భాగంగా వింగ్ ఇండియా ఏవియేషన్ సదస్సును కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్లయింగ్ ఫర్ ఆల్ విధానానికి అనుగుణంగా (మిగతా 2వ పేజీలో)

# సంపాదకీయం

## ప్రధాన సమస్యలపై పాలకులు చర్చించాలి !

దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఇప్పుడు ప్రధానంగా చర్చించాల్సిన అవసరం ఉంది. అనేక విధాలుగా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్న కారణంగా..బతకలేక పోతున్న కారణంగా సమస్యలపై చర్చించాలి. ప్రతి అంశంలోనూ కేంద్రం వేరు,రాష్ట్రం వేరు అన్న ధోరణిలో కాకుండా దేశం అంతా ఒక్కటే అన్న తరహాలో విధానాలు ఉండాలి. ధాన్యం కొనుగోలు,పంటల విధానం, జలవిధానాల్లో జాతీయ విధానం అంటూ ఒకటి ఉండాలి. రాష్ట్రానికో తీరు అన్న తీరు మారాలి. పెట్రోల్ ధరలు, జిఎస్టీలపైనా చర్చించాలి. ఇలా ధరలు పెంచుకుంటూ పోవడం దారుణంకాక మరోటి కాదు. దేశంలో జలవనరులు విపరీతంగా ఉన్నాయి. పంటలు పండే భూములు ఉన్నాయి.కానీ ఇంకా ఆకలిదప్పులు తప్పడంలేదు. ఈ తరుణంలో ప్రధాని మోడీ పంటలు, జలాలపై జాతీయ విధానం తీసుకుని రావాలి. జిఎస్టీతో అనేక రంగాలు కుదేల య్యాయి. లాగే పెట్రో ధరల విధానం ప్రజల నడ్డి విరచేదిగా ఉంది. విద్యుత్ ఛార్జీల మోత కూడా అలాగే ఉంది. ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించాలి. అవసరమైతే పార్లమెంట్ వేదికగా ఈ సమస్యలపై ఎలాంటి సందేహాలకు తావులేని విధంగా సమగ్రంగా చర్చించాలి. తాజాగా పంటల విధానంపై జరుగుతున్న గందర గోళానికి కూడా ముగగింపు పలకాలి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పంట పండుతుంది. ఆ పంటలను ప్రొక్యూర్ చేసేందుకు సమగ్ర విధానం రావాలి. రైతుల సమస్యలపై అసలు సమగ్రంగా చర్చించాలి. రైతాంగం పట్ల కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని రైతులు తమ ఆందోళనల సందర్భంగా ఆరోపించారు. ధాన్యం కొనుగోలు బాధ్యత కేంద్రానిదేనని తెలంగాణ ఆరోపిస్తోంది. ఇంతకాలం ముడిబియ్యం గురించి మాట్లాడిన తెలంగాణ ఇప్పుడు ఏకంగా నేరుగగా వడ్లను కొనాలని అంటోంది. ధాన్యం కొనుగోలు చేసి దాన్ని రా రైస్‌గా మార్చుకొంటారో, బాయిల్డ్ రైస్‌గా మార్చుకొంటారో కేంద్రం ఇష్టమని తెలంగాణ ప్రభుత్వం వాది స్తోంది. పంజాబ్‌లో గోధుమలను పిండిలా మార్చి ఇస్తున్నరా? పత్తిని బేల్స్ చేసి ఇస్తున్నరా? పప్పు పంటలను పప్పు చేసి ఇస్తేనే తీసుకొంటున్నరా? అని ప్రశ్నించడం ద్వారా కొత్త వివాదానికి తెలంగాణ మంత్రులు తెరలేపారు. నిజానికి ఇలా మాట్లాడడం కొంత దుందుడుకు వ్యవహారంగానే చూడాలి. వడ్లకు, గోధుమలకు తేడా తెలియకుండా రాష్ట్రమంత్రులు మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం నిరంకుశ వైఖరి అవలంబిస్తోందని తెలంగాణ ఆరోపిస్తున్నది. నిజానికి ఏ ఇతరరాష్ట్రాల్లోనూ ఇలాంటి పంచాయితీలు లేవు. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశ యాల్లో పూడిక పేరుకుని పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతుల కు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జాతీయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహించేలా చూసుకోవాలి. కరోనా నేర్పిన గుణపాఠం మనకు అనుభవం కావాలి.

ఎడిటర్

## వనదుర్గా మాత రథం ఏర్పాటుకై

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రూ.5 లక్షల విరాళం



**మెదక్, మార్చి 25 (అక్షర వెలుగు):** తన ఎమ్మెల్సీ వేతనం నుండి ఆలయ కమిటీకి మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సూచన మేరకు విరాళం అందజేశారు ఎమ్మెల్సీ కవిత అన్నారు. మెదక్ లోని ప్రముఖ పుణ్య క్షేత్రం ఏడు పాయలలోని వనదుర్గా మాత ఆలయంలో నూతన రథం ఏర్పాటుకై శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రూ.5 లక్షల విరాళం చెక్కును అందజేశారు. అమ్మవారి మీద అచంచలమైన భక్తితో ఉడతా సాయంగా తన వంతుగా, ఎమ్మెల్సీ వేతనం నుండి రూ.5 లక్షల విరాళం అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ మేరకు రూ.5 లక్షల చెక్కును ఆలయ కమిటీకి ఎమ్మెల్సీ కవిత అందజేశారు. ఎమ్మెల్సీ కవిత గారు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డితో కలిసి గతంలో ఏడుపాయల పుణ్యక్షేత్రంలోని వనదుర్గా మాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు

# కేంద్రం తీరు దారుణం

పండించిన పంట మొత్తం కొనాల్సిందే • పీయూష్ గోయల్ దిష్టిబొమ్మ దగ్ధం • కేంద్రానికి బుద్ధి చెబుతామన్న మంత్రి ఇంద్రకరణ్



**నిర్మల్, మార్చి 25 (అక్షర వెలుగు):** కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలంగాణ ప్రజలు నూకలు తినాలని అంటూ అవమాన పరిచేలా మాట్లాడుతున్నారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మండిపడ్డారు. వడ్లు కొనుగోలు చేయాలని చట్టంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దిష్టిబొమ్మను తాంసీ మండలం పొన్నారిలో మంత్రి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్-వన్ ప్రొక్యూర్మెంట్ పాలసీని వెంటనే ప్రకటించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద అన్ని రకాల ధాన్యాలకు వర్తించే విధంగా ఏకరీతి జాతీయ ధాన్య సేకరణ విధానాన్ని రూపొందించాలన్నారు. వరి ధాన్యాన్ని వందశాతం పూర్తిగా ఎఫ్సీఐ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడలని, లేకపోతే రైతన్నలతో కలిసి నిరస సెగలు ఢిల్లీని తాకేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పంజాబ్‌లో రెండు పంటలు కొంటున్న కేంద్రం తెలంగాణలో వడ్లు ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయ చట్టాలకు నిరసనగా ఆందోళన చేస్తున్న 700 మంది రైతులను కేంద్రం పొట్టన పెట్టుకుందని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి రైతులు ప్రజలపై భారం మోపింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అహంకార ధోరణిలో సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. మన రాష్ట్ర రైతాంగం పండించిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఇంద్రకరణ్ రెడ్డి ద్వజమెత్తారు. వరి ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర వైఖరిరికి నిరసనగా చేపట్టబోయే ఆందోళనలు, భవిష్యత్ కార్యాచరణపై నియోజకవర్గస్థాయి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తల సన్నహాక సమావేశానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ గ్రామపంచాయతీ, మండల ప్రజాపరిషత్, జిల్లా, మండల స్థాయి రైతుబంధు సమన్వయ సమితి, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్, డిసిసిబీ, డీసీఎంఎస్, మున్సిపాలి టీల్లో తీర్మానాలు చేయాలని చెప్పారు. అందరిని సమన్వయ పరుస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.యాసంగిలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయకపోతే కేంద్రంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## గుజరాత్ ఎన్నికలపై పికె నజర్

(మొదటి పేజీ తరువాయి..) నేత రాహుల్‌గాంధీని కలిసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కొంతమంది గుజరాత్ కాంగ్రెస్ నేతలు కూడా ప్రశాంత్ కిషోర్‌ను తీసుకోవడానికి ఆసిక్తగా చూపుతున్నట్లు సమాచారం. తుది అభిప్రాయం మాత్రం రాహుల్ గాంధీదేనని ఆ వర్గాలు తెలిపాయి. అయితే ప్రశాంత్ కిషోర్ సన్నిహితులు ఈ వార్తలను తిరస్కరించారు. గతేడాది ఆయన కాంగ్రెస్‌లో చేరాలనుకున్నారని, అయితే పలు కారణాలతో భాగస్వామ్యం కుదరలేదని అన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. పంజాబ్‌లోనూ వెనకబడిపోవడంతో కాంగ్రెస్‌కి పెద్ద ఎదురుదెబ్బ తగిలిన్లట్టైంది.

## పార్టీ బలోపేతానికి నడుం బిగించిన సోనియా

తెలంగాణపైనా దృష్టి సారించాలన్న విహెచ్

**న్యూఢిల్లీ, మార్చి 25 (అక్షర వెలుగు):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రక్షాళన ప్రారంభించారని ఆ పార్టీ సీనియర్ నేత వీహెచ్ తెలిపారు. ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. శనివారం పార్టీ ప్రధాన కార్యదర్శు లతో సోనియా సమావేశం అవుతున్నారని వీహెచ్ వెల్లడించారు. తెలంగాణ లోని పరిణామాలను కూడా సోనియా గాంధీ పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తెలంగాణకు చెందిన సీనియర్ నాయుకులను పిలిచి సోనియా గాంధీ మాట్లాడాలని వీహెచ్ పేర్కొన్నారు. జగ్గారెడ్డి తప్పు ఏమీ లేదని.. గాంధీ భవన్‌లో కొంత మంది రెచ్చగొట్టే విధంగా మాట్లాడినందుకు ఆయన భాగోద్వేగానికి లోనయ్యి మాట్లాడారన్నారు. సీనియర్ నేతల సమావేశంలో సోనియా గాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు తీర్మానం చేశామన్నారు. పార్టీకి వ్యతిరేకంగా సీనియర్ నేతలు ఎటువంటి వ్యాఖ్యలూ చేయలేదన్నారు. పది సంవత్సరాలుగా తెలంగాణలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకతను కాంగ్రెస్ ఉపయోగించుకో వాలన్నారు. టీఆర్ఎస్, బీజేపీల కంటే మెరుగైన కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ చేపట్టాలని వీహెచ్ డిమాండ్ చేశారు.

## ఏవియేషన్ షోను ప్రారంభించిన జ్యోతిరాదిత్య

(మొదటి పేజీ తరువాయి..) పనిచేస్తున్నామని తెలిపారు. పాత విమానాశ్రయాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు. గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులను అభివృద్ధికి చేస్తున్నామన్నారు. వాటర్ ఎయిరో డ్రోమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో హెలీప్యాడ్ల ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రోన్ పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం తన విజన్‌ను చాటిచెప్పిందన్నారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా-2022 ఏవియేషన్ షో సందర్శకులను అలరిస్తోంది. గతేడాది బోయింగ్ విమానాల హంగులను చూసిన నగరవాసులను.... ఈసారి ఎయిర్‌బస్ సొగసులు, ఎంబ్రరర్ రాజసం, ఫైటర్ జెట్ విన్యాసాలు కట్టిపడేస్తున్నాయి. ఆర్మీ హెలికాప్టర్లు, చార్టెడ్ ఫ్లయిట్లు, కమర్షియల్ విమానాలు ఇలా పది వరకు విమానాలు రన్‌వేపై సందర్శకుల కోసం నిలిపి ఉంచారు. విమానాల లోపలి ఫీచర్లు, పనితీరు, బోర్డింగ్ ఎక్స్‌పీరియన్స్‌పై ఎగ్జిబిటర్లు.... సందర్శకులకు వివరిస్తున్నారు. మొదటి రోజు బీ2బీ మీటింగ్స్‌లో భాగంగా ఎయిర్‌బస్, ప్రాట్ అండ్ విట్నీ కంపెనీలు భారత పౌరవిమానయాన శాఖతో.... తమ భాగస్వామ్యం, భవిష్యత్తు ఏవియేషన్ ప్రణాళికలు పంచుకున్నాయి. విమానాల ప్రదర్శనతోపాటు... ఎయిర్‌బస్, ప్రాట్ అండ్ విట్నీ కంపెనీలు భవిష్యత్తు ప్రణాళికలపై కీలక ప్రకటలను వెలువరించాయి. భారత్ తమకు కీలక వ్యాపార భాగస్వామి అని రాబోయే ఇరవై ఏళ్లలో 2 వేల 210 విమానాలను భారత్‌కు అందజేస్తామని ఎయిర్‌బస్ ప్రకటించింది. ప్రముఖ విమాన ఇంజన్ల తయారీ కంపెనీ.... ప్రాట్ అండ్ విట్నీ ఈ ఏడాది ఏప్రిల్ కల్లా బెంగళూరులో తమ క్యాపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపింది. క్రమంగా భారత్‌లోని ఇతర నగరాలకు ఈ ఫెసిలిటీని విస్తరిస్తామని పేర్కొంది.ఏవియేషన్ షోలో భాగంగా ఎయిర్ బస్ 350 ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బిజినెస్ డెలిగేషన్, ఎగ్జిబిటర్ల కోసం... ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ ఫీచర్లను ప్రదర్శించారు. ఏవియేషన్ షోలో భాగంగా సందర్శకుల కోసం వింగ్ కమాండర్ కొమర్, స్క్వాడ్రన్ లీడర్ అక్షయ్ టీం ఆధ్వర్యంలోని సారంగ్ టీమ్ చేసిన విన్యాసాలు చూపరులను అలరించాయి.

# బ్యాంకుల తీరుతో సామాన్యులకు కష్టాలు

(మొదటి పేజీ తరువాయి..) (ఎస్‌బీఐ) వినియోగదారులకు ఈ మధ్య కాలంలో మళ్లీ దగ్గర కావడానికి యత్నిస్తోంది. కరోనాతో డీలాపడ్డ బ్యాంకింగ్ రంగాన్ని పట్టాలకెక్కించేందుకు అన్ని బ్యాంకులు యత్నిస్తున్నాయి. గృహ,వాహన రుణాలపై వడ్డీలు తగ్గిస్తోంది. అలాగే కస్టమర్లపై ఎడాపెడా వడ్డింపులకు దూరంగా ఉండాలని చూస్తోంది. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. కరోనా కష్ట కాలంలోనూ బ్యాంకులు తమ బుద్ధి పోనిచ్చుకోలేదు. రుణాలపై రిజర్వ్ బ్యాంకు మారిటోరియం విధించినా వడ్డీలు మాత్రం తడిసి మోపెడు అయ్యాయి. ఇకపోతే అనేక బ్యాంకులు డెబిట్, క్రెడిట్ కార్డులు తొలగించి, మరిన్ని డిజిటల్ చెల్లింపు విధానాలను అమల్లోకి తీసుకు రావాలని యోచిస్తున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహించాలని చూస్తోంది. దేశంలో అయిదోవంతు జనాభాకు ఎస్‌బీఐ బ్యాంకింగ్ సేవలు అందిస్తోంది. ఎస్‌బీఐ ఖాతాదార్లలో అత్యధికులు డెబిట్‌కార్డులపై ఆధారపడి ఉన్న సంగతి విదితమే. అయినా కూడా బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి ప్లాస్టిక్ కార్డులను తొలగించాలన్నది తమ యోచన అని, ఇది సాధ్యం చేయగలమని భావిస్తున్నట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ గతంలో తెలిపారు. ఎస్‌బీఐ అందుబాటులోకి తెచ్చిన యోనో వంటి యాప్‌ల ద్వారా, దేశీయంగా డెబిట్ కార్డుల వినియోగాన్ని తగ్గించగలమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేశం మొత్తంమీద దాదాపు 93 కోట్ల డెబిట్, క్రెడిట్‌కార్డులు వినియోగంలో ఉన్నాయని వెల్లడించారు. యోనో యాప్ సాయంతో ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరించవచ్చని, కార్డు లేకుండా దుకాణాల్లో చెల్లింపులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. కొన్ని ఉత్పత్తుల కొనుగోలుకు యోనో యాప్ ద్వారా రుణం కూడా పొందవచ్చని, అందువల్ల క్రెడిట్‌కార్డు కూడా 'బేబులో ప్రత్యామ్నాయ సాధనం'గా మిగిలిపోతుందని వివరించారు. రాబోయే అయిదేళ్లలో దేశీయంగా కార్డు అవసరం అత్యంత పరిమితం అవుతుందని, వర్చువల్ కూపన్లే ప్రధానపాత్ర పోషిస్తాయని తెలిపారు. చెల్లింపులకు ప్రస్తుతం అనుసరిస్తున్న క్యూఆర్ కోడ్ విధానం కూడా ఖరీదైనదేనని పేర్కొన్నారు.

# చలాన్ల క్లీయరెన్స్‌తో 190కోట్ల ఆదాయం

31 లోగగా వినియోగించుకోవాలన్న ట్రాఫిక్ జెసిపి

**హైదరాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** ట్రాఫిక్ చలాన్ల రాయితీ ఆఫర్‌కు భారీ స్పందన లభిస్తోందని ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 1.85 కోట్ల ట్రాఫిక్ చలాన్లు క్లియర్ అయ్యాయని, చలాన్ల ద్వారా రూ.190 కోట్లు వసూలు అయినట్లు చెప్పారు. ఈనెల 31 వరకే చలాన్ల రాయితీ అవకాశం ఉందన్నారు. చలాన్ల రాయితీ పొడిగిస్తారా? అన్న మీడియా ప్రశ్నకు సమాధానంగా అలాంటి ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఏప్రిల్ నుంచి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చార్జిషీట్లు వేస్తామని సీపీ రంగనాథ్ తెలిపారు. 4 రోజులో డిస్కౌంట్ ఆఫర్‌కు భారీ స్పందన వచ్చిందన్న ఆయన.. మూడు కమిషనరేట్ల పరిధిలో అనూహ్య స్పందన వచ్చింది.650 కోట్లకు పైగా విలువైన చలాన్స్ క్లియర్ అయ్యాయి. ఇందులో రాయితీ పొగ రూ.190 కోట్లు ఖజానాకు వచ్చి చేరాయన్నారు.. ఇక, కోటి ఎనభై ఐదు లక్షల చాలన్లు క్లియర్ అయ్యాయని.. రోజుకు ఏడు నుండి పది లక్షల చలాన్లు క్లియర్ అవుతున్నాయని.. మార్చి 31వ తేదీ వరకు అవకాశం ఉంటుందని.. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. మళ్లీ తేదీని పొడిగించే ఆలోచన లేదని స్పష్టం చేసిన ఆయన.. టార్గెట్ పెట్టుకుని చలాన్ల వసూలు చేయాలన్న ఆలోచన లేదన్నారు.. 15 వందల కోట్ల విలువ చేసే చలాన్ల పెండింగ్ ఉన్నాయి.. 60 నుండి 70 శాతం క్లియర్ అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు.

## ఆర్టీసీ ఆస్తులు అమ్మే ఆలోచన లేదు: సజ్జన్నార్



**హైదరాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** ఆర్టీసీ ఆస్తుల అమ్మకంపై సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడా ఆర్టీసీ ఆస్తుల అమ్మకం గానీ, డిపోల మూసివేత గానీ చేయడం లేదని ఆయన చెప్పారు. అలాగే ఉద్యోగులకు వీఆర్ఎస్ ఇచ్చే విషయంపైనా ఆయన స్పందించారు. వీఆర్ఎస్ ద్వారా ఎవరినీ ఇప్పుడే తొలగించే ఆలోచన లేదని అన్నారు. ఉద్యోగుల్లో కొందరు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించామని, అలాంటి వారందరి నుంచి ప్రస్తుతం అభిప్రాయ సేకరణ మాత్రమే చేస్తున్నామని అన్నారు. అలాగే వెల్ఫేర్ బోర్డ్స్ పనిచేస్తున్నందున యూనియన్ల నేతలెవరూ టెన్షన్ పడాల్సిన పనిలేదన్నారు.

# హైదరాబాద్‌తో కలసి పనిచేయనున్న బోస్టన్

అమెరికా పర్యటనలో పలు ఒప్పందాలు చేసుకున్న కెటిఆర్



**బోస్టన్, మార్చి 25 (అక్షర వెలుగు):** హైదరాబాద్ నగరంతో కలిసి పని చేసేందుకు అమెరికాలోని బోస్టన్ సిటీ ముందుకు వచ్చింది. బోస్టన్‌లో ఆరోగ్య రంగంపై జరిగిన గ్లోబర్ ఇన్నోవేషన్-2022 సదస్సులో పాల్గొన్న మసాచుసెట్స్ గవర్నర్ చార్లీ బేకర్.. మంత్రి కేటీఆర్‌కు ఈ మేరకు హామీఇచ్చారు. హైదరాబాద్‌కు, బోస్టన్ నగరానికి మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్ తరహాలోనే బోస్టన్‌లో కూడా ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఐటీ రంగాలకు చెందిన అనేక కంపెనీలు పని చేస్తున్నాయన్నారు. రెండు రాష్ట్రాల మధ్య పెట్టుబడులకు సంబంధించిన పరస్పర అవకాశాలను పరిశీలించడంతో పాటు లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీల మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని చార్లీ బేకర్ పేర్కొన్నారు. తద్వారా ఈ రంగంలో అనేక నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందన్నారు. బోస్టన్‌లో హెల్త్ రికార్డుల డిజిటలీకరణ కొనసాగుతుందని, తద్వారా అక్కడి పౌరులకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నయన్న విషయాన్ని బేకర్ ప్రస్తావించారు. ముఖ్యంగా కరోన సంక్షోభ సమయంలో ఈ డిజిటల్ హెల్త్ రికార్డుల వలన వేగంగా వారికి చికిత్స అందించేందుకు అవకాశం కలిగిందని చెప్పారు. ఇరు నగరాల మధ్య అవగాహన కోసం చేపట్టే కార్యక్రమాల వలన భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బయో లైఫ్ సైన్సెస్ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపత్యంలో హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను వివరించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. తెలంగాణలో కూడా ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో హెల్త్ రికార్డ్లలను డిజిటలైజేషన్ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతమున్న లైఫ్‌సైన్సెస్ రంగంలోని సైంటిస్టులతోపాటు ఐటీ, టెక్ రంగాల డాటా సైంటిస్టుల చేస్తున్న ఉమ్మడి కృషితో రానున్న రోజుల్లో అద్భుతమైన ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందన్నారు. వివిధ రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యత వలన రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, పెట్టుబడుల గమ్యస్థానంగా మారిందని కేటీఆర్ అన్నారు.

## భారీ అంచనాల మధ్య విడుదలైన ఆర్ఆర్ఆర్

(మొదటి పేజీ తరువాయి..) హత్తుకుంటుంది. హీరోలిద్దరి ఐడియాజీ వేరైనా.. రెండు పాత్రలకు రాజమౌళి ఇచ్చిన స్క్రిన్ ప్రజన్స్ బాగుంది. కీరవాణి మ్యూజిక్, డైరెక్షన్, విజివల్స్, ఫస్ట్ హాఫ్ సినిమాకి ప్లస్ అయ్యాయి. ఇదిలా ఉండగా? తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్ల వద్ద 'ఆర్ఆర్ఆర్' పండుగ వాతావరణం నెలకొంది. జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ అభిమానులు థియేటర్ల వద్ద డప్పులు, టపాసులతో హంగామా చేస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ కటౌట్లకు పాలాభిషేకాలు చేసి తమ అభిమానని చట్టుకుంటున్నారు. అభిమానుల నియంత్రణకు థియేటర్ల యాజమాన్యాలు చర్యలు తీసుకుంటూ.. తెర రక్షణ కోసం బారికేడ్లు, ఇనుప చువ్వలు అమర్చారు. ఆర్ఆర్ఆర్ సినిమా చూసి అభిమానుల హర్షాతిరేకాలు ఓరేతాయి. థియేటర్లు పరిసరాలు మొత్తం జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ పోస్టర్లు, కటౌట్లతో నిండిపోయ్యాయి. విదేశాల్లోనూ థియేటర్ల వద్ద అభిమానుల ఆనందోత్సాహం నెలకొంది.

## ప్రజల పాలిట శాపం



(మొదటి పేజీ తరువాయి..) వేస్తుంటే ప్రజాస్వామ్య బద్ధంగా తాము నిరసన వ్యక్తం చేస్తే పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ మండిపడ్డారు. పోలీసుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల సామాన్యుని జీవితంలో అగాధం ఏర్పడింది. గ్యాస్ ధరలు పెంచితే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి పేదలను ఆదుకుంది. కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలపై చార్జీల భారం మోపుతున్నారు. పేదలపై భారం తగ్గించే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుంది అని ఆమె అన్నారు.

**మరోవైపు ట్రాన్స్‌కో భవనం ముందు ధర్నా**

తెలంగాణ రాష్ట్ర ప్రజల నడ్డి విరిచే విధంగా విద్యుత్ చార్జీలను పెంచిన కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూర్ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రాన్స్ కో కార్యాలయాన్ని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కమిటీ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల సామాన్య మధ్య తరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని,తెలంగాణ రాష్ట్రాల ఉద్యోగాలు లేక చిన్న తరహా వ్యాపారాలు చేస్తున్న నిరుద్యోగ యువతకు ఇది గుదిబండ లాంటి విషయమని,ప్రజలను నట్టేట ముంచడంలో కెసిఆర్ ప్రభుత్వం దేశానికే ఆదర్శమని.పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వెంకట్ బల్మూర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి,**




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి25 (అక్షర వెలుగు):** 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పింఛన్లు, సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఆసరా పెన్షన్ లను 5 వేలకు పెంచాలని, సొంత ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంధా మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ ప్రజా పందా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మణుగూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం తో పాటు వ్యక్తిగత దరఖాస్తులు కూడా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్ లు, రేషన్ కార్డులు, సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలని, ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గారు ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వస్తే 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు మంజూరు చేస్తామని, సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని, ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సబ్ డివిజన్ నాయకులు ఎండీ. గౌస్, కురసం.రామకృష్ణ, తిరుపతి, వెంకటేశ్వర్లు, వెంకటేష్, ప్రభాకర్, రాములు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు శంకుస్థాపన





**పరిగి, మార్చి 25 (అక్షర వెలుగు):** పరిగి నియోజకవర్గం కుల్కచెర్ల మండల పరిధిలోని ఇప్పుయిపల్లి గ్రామంలో ఎమ్‌జిఎన్ఆర్ఈజియస్ 5 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ సత్య హరిచందర్, జడ్పీటీసీ రాందాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, గ్రామ సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి,మరియు ఎంపీటీసీ పద్మ రఘు గార్లతో కలిసి పాల్గొన్న తెరాస రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజు , మండల పార్టీ అధ్యక్షులు శేరి రాం రెడ్డి ,తెరాస మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి25 (అక్షర వెలుగు):** శుక్ర వారం గుండాల మండలం లోని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా సంవత్సరానికి ఆరు వేల రూపాయలు లబ్ధి పొందుటకు రైతులు తమ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ నెంబరు అనుసంధానం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఎం. దీపిక తెలిపారు. ఇప్పటి నుంచి బ్యాంకు అకౌంట్ నెంబర్ ఆధారంగా కాకుండా ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా నగదు జమ చేయడం జరుగుతుందని, అందుకు రైతులందరూ తమ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ అనుసంధానం ఉందో లేదో చెక్ చేసుకుని ఆధార్ లింకు లేనివారు ఈ నెల 30 లోపు పీఎం కిసాన్ పోర్టల్ లో స్వయంగా నమోదు చేసుకోవచ్చని లేదా బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డుతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

# 42వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ రావు పుట్టిన రోజు వేడుకలు




**కరీంనగర్, మార్చి 25 (అక్షర వెలుగు):** కరీంనగర్ నగరంలో 42వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ రావు పుట్టిన రోజు వేడుకలు వారి అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు అభిమానులు మీడియా తో మాట్లాడుతూ అశోక్ అన్న ఎల్లవేళలా మాకు అందుబాటు లో ఉంటూ మాకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి నేను ఉన్న అనే భరోసా ఇచే నాయకుడు అశోక్ రావు అన్నారు.మా నాయకుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలుతో మున్ముందు మాకు ఇలానే సేవ చేయాలని మేము మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నాము అని అన్నారు..

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఐ రైతు సంఘం (ఏ ఐ కె ఎస్) డిమాండ్




**పరిగి, మార్చి 25 (అక్షర వెలుగు):** పరిగి పట్టణ కేంద్రంలో విద్యుత్ కార్యాలయం ముందు సిపిఐ (ఏ ఐ కె ఎస్) రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి పి ఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మొహమ్మద్ రైతు సంఘం (ఏ ఐ కె ఎస్) జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ విద్యుత్ బస్సు ఛార్జీలు నిత్యావసరాల సరుకులు ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పక్షాన పాలన చేస్తున్నారా.లేదా కార్పోరేట్ సంస్థ ల కోసం పరిపాలన చేస్తున్నారా అని వారు ప్రశ్నించారు పెంచిన విద్యుత్ చార్జీలు బస్సు ఛార్జీలు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని లేకపోతే ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సి పి ఐ పుడుర్ మండల కార్యదర్శి సి హెచ్ బిచ్చన్న సి పి ఐ రైతు సంఘం నాయకులు చందు జంగయ్య రాములు వెంకటయ్య భీమయ్య శ్రీను శంకరయ్య తదితరుల పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి కేసీఆర్..ఏదైనా చెప్పారంటే అది చట్టం చేసినట్టే, ఇచ్చిన హామీ నెరవేర్చి తీరుతారు

**అందోల్ శాసనసభ్యుడు చంటి క్రాంతి కిరణ్**



**ఆందోల్, మార్చి25 (అక్షర వెలుగు):** ప్రభుత్వ పథకాలను కుల వృత్తుల వారు సద్వినియొగం చేసుకోవాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఆందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా రేగోడు మండలం గజవాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ అనిత మాణప్ప మరియు మెదక్ జె.డి.మరియు కురుమ సంఘం మెదక్ జిల్లా నాయకులు భూమన్నతో కలిసి గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది అంతకు ముందు దుర్గామాతను దర్శించుకొని పూజలు చేయడం జరిగింది అనంతరం సిసి రోడ్డుకు కొబ్బరికాయ కొట్టినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కులవృత్తుల సంక్షేమం కోసం కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారి లబ్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను వినియోగించుకోవలని ముఖ్యమంత్రి కేసీఆర్..ఏదైనా చెప్పారంటే అది చట్టం చేసినట్టేనని, ఇచ్చిన హామీ నెరవేర్చి తీరుతారని చెప్పేందుకు రాష్ట్రంలో అమలు అవుతున్న కార్యక్రమాలే నిదర్శనం ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లప్ప టిఆర్ఎస్ నాయకులు నారాయణ రేగోడు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజేందర్ పాటిల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి కిషన్ రెడ్డి, నరేందర్, రేగోడు ఎంపిటిసి, గొల్ల నరసింహులు, మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సుంకే రమేష్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవి టిఆర్ఎస్ నాయకులు వినోద్ మాజీ వైస్ ఎంపీపీ రాములు గజవాడ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి రాములు గ్రామ ఉపసర్పంచ్ కె పాల్ రెడ్డి వార్డ్ మెంబర్ పీ సంజీవ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది

# వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాల రాయితీ పై స్పెషల్ డ్రైవ్




**పెద్దపెల్లి, రామగుండం గోదావరిఖని, మార్చి 25 (అక్షర వెలుగు):** వాహనదారులు ప్రభుత్వం ఇచ్చిన రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి మీ వాహనాల పై ఉన్న పెండింగ్ చలానాలు క్లియర్ చేసుకోండి.... రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీపీ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ మరియు అడ్మిన్ డీసీపీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ , ఆదేశాల మేరకు రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , ఆధ్వర్యంలో ఎస్సైలు కమలాకర్, నాగరాజు లు తమ సిబ్బంది తో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వాహనదారులకు పెండింగ్ చలాన్ లపై ప్రభుత్వం ఇచ్చిన రాయితీ లపై ఈ రోజు నుండి మూడు రోజులు పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. స్పెషల్ డ్రైవ్ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , మరియు ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులకు పెండింగ్ చలాన్ లపై ప్రభుత్వం ఇచ్చిన రాయితీ ల గురుంచి తెలియచేస్తూ వారి చలాన్ లు చెల్లించడం లో కృషి చేయడం జరుగుతుంది.ద్విచక్రవాహనాలు మరియు మూడు చక్రాల వాహనాలపై 75% రాయితీ కలదు. నాలుగు చక్రాలు లేదా అంత కన్నా పెద్ద వాహనాల పై 50% రాయితీ అవకాశం కలదు. ఆర్టీసీ వాహనాల పై 70% రాయితీ పొందగలరు. పేటియమ్,ఆన్ లైన్ మీ సేవ మరియు మొదలగు ఆన్లైన్ సర్వీస్ ల ద్వారా మీ పెండింగ్ చలానాలు చెల్లించవచ్చును. ప్రభుత్వం కల్పించిన ఈ రాయితీ అవకాశం ఈ నెల 31 వరకు మాత్రమే ఉన్నందున వాహనదారులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ వాహనాల పై ఉన్న పెండింగ్ చలాన్ లు చెల్లించండి. ఈ కార్యక్రమంలో ఎస్సై కమలాకర్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో ఆత్మహత్యాయత్నా కలకలం

**పెద్దపల్లి, మార్చి 25 (అక్షర వెలుగు):** కార్మిక హక్కుల కోసం కొట్లాడే నాయకుడు తోటి కార్మికురాలిని లైంగిక వేధింపులకు గురిచేస్తూ అధికారుల ముందు చెప్పు దెబ్బలు తిన్నా బుద్ది మారలేదు.రౌడీలను ఇంటి పైకి పంపించి భౌతిక దాడికి దిగడంతో తనకు న్యాయం చేయాలంటూ బాధితురాలు ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గోదావరిఖనిలో కలకలం రేపింది. స్వప్న అనే సింగరేణి కార్మికురాలు సహెూద్యోగి లైంగిక వేధింపులు భరించలేక ఆర్జీ-1జీఎం కార్యాలయం ముందు ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. భర్తను కోల్పోయి కారుణ్య నియామకాల్లో ఉద్యోగం సాధించిన స్వప్న తన కాళ్లపై నిలబడి పిల్లలను వృద్ధిలోకి తీసుకురావాలనుకుంది. ఉద్యోగంలో చేరిన నాటి నుండి స్వప్నకు అడుగడుగున అవమానాలు ఎదురవుతూనే ఉన్నాయని కన్నీరు పెట్టింది. గతంలో సంస్థ నుండి రావలసిన డబ్బుల కోసం ఓ అధికారి ఇంటికి వచ్చి చెక్కు తీసుకోవాల్సిందిగా ఒత్తిడి చేసాడని... ప్రస్తుతం పనిస్థలంలో ఫిట్ సెక్రెటరీ స్వామిదాస్ తన లైంగిక వాంఛను తీర్చాలంటు వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. గురువారం రాత్రి స్వామిదాస్ అనుచరులు తన ఇంటి పైకి వచ్చి విచక్షణారహితంగా కొట్టడమే కాకుండా రాజీకి రాకపోతే ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆమే పేర్కొంది. ఆర్జీ-1వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న స్వప్నకు ఎటు చూసిన అవమానాలు ఎదురుకావడంతో నిస్సహాయ స్థితిలో జీఎం కార్యాలయం ముందు ఆత్మహత్యకు యత్నించింది. స్థానిక మహిళా సంఘాల నాయకులు, తోటి కార్మికులు ఆమెకు మద్దతు తెలిపారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. స్వామి దాసు పై పోలీస్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు

# వ్యవసాయ సహకార సంఘంసర్వసభ్య సమావేశం




**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (అక్షర వెలుగు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యాచారం లిమిటెడ్ శుక్రవారం రోజున వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యాచారం జడ్ పి టి సి చిన్నోళ్ళ జంగమ్మ హాజరై రైతుల సమస్యల మీద మాట్లాడారు. సంఘ పాలకవర్గం తరపున సంఘం యొక్క వార్షిక నివేదిక సమర్పించుట సంతోషం వ్యక్తం చేశారు. సంఘం ద్వారా రైతులకు వ్యవసాయం అవసరాలకు కావలసిన దీర్ఘకాలిక రుణంలో పాడి పశువులు, కోళ్లు, మేకలు ,గొర్రెలు మరియు సంఘం ద్వారా సేవింగ్ మరియు ఫిక్స్ డిపాజిట్లు, బంగారు ఆభరణం లో తాకట్టు పై రుణ సదుపాయం కల్పిస్తున్నామని, సంఘం ద్వారా మండలంలోని అన్ని రకముల ఎరువులు విక్రయించు టకు విత్తనములు అందుబాటులో ఉంచుతున్నామని, కనుక సంఘము అభివృద్ధి పరచుటకు మీ సహాయ సహకారం లో చాలా అవసరం అని, మీ శక్తి కొలది డిపాజిట్లు చేసే సంఘ అభివృద్ధి కొరకు పాటుపడాలని రైతులు సకాలంలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు ఇతర రుణాలు సకాలంలో చెల్లించాలని ఇట్టి సౌకర్యాలను రైతులు సకాలంలో వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగరాజు, మహేష్ క్యాషియర్ సహకార సంఘం అధ్యక్షులు తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు పాచ్చభాష, మక్క పల్లి స్వరూప, కత్తి రెడ్డి మాధవి, మద్దెల శశికళ, కొండ మధుకర్ రెడ్డి, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉప సంహారి చుకోవాలి

**ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు**



**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ పిలుపుమేరకు ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు శిగ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి లీడర్ పొట్టి రాములు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపునకు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా శుక్రవారం బీజేపీ నిరసనలకు పిలుపునిచ్చిందని ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు ఈరోజు నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. కరెంట్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర ప్రజలపై ఏకంగా 6 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపడం దారుణమన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కరెంటు ఛార్జీల పెంపుపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చెప్పారు. పాతబస్తీలో కరెంట్ బిల్లులను వసూలు చేయడం చేతగాని ప్రభుత్వం ఆ భారాన్ని సామాన్యులపై మోపడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్‌లకు చెల్లించాల్సిన రూ.48 వేల కోట్ల బకాయిలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. అలాగే డిస్కంలకు వినియోగదారులు చెల్లించాల్సిన కరెంట్ బకాయిలు రూ.17 వేల కోట్లుండగా, అందులో ప్రభుత్వ శాఖలకు చెందిన బకాయిలే రూ. 12,598 కోట్లు ఉన్నాయన్నారు.వినియోగదారులు చెల్లించాల్సిన బకాయిలు రూ. 4603 కోట్లు కాగా, అందులో అత్యధికంగా పాతబస్తీకి చెందినవే తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పని తీరు మార్చుకోకుంటే ఇంత కన్నా పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు శివ కుమార్, నరసింహారెడ్డి, ఒబిసి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రావుల మహేష్, ఐలయ్య, శివ కుమార్, జయ బాబు గౌడ్, బూతు అధ్యక్షులు హరి శంకర్ గౌడ్, శ్రీకాంత్, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తరలించడాన్ని నిలిపివేయాలని ఎమ్మార్వోకు వినతి

**చర్యలు తీసుకోవాలని పలివెల వార్డ్ మెంబర్ ఆనగంటి కృష్ణ పిర్యాధు**




**మునుగోడు, మార్చి 25 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం పలివెల గ్రామంలో, నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ వెంటనే ఆపాలని ఎమ్మార్వో జకర్తి శ్రీనివాసుకి వినతి పత్రం అందజేశారు పలివెల వార్డ్ మెంబర్ ఆనగంటి కృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలివెల గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఆయన అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌కు అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అనుమతులు ఉంటే ఎన్ని క్యూబిక్ మీటర్ల పరిధిలో అనుమతి తీసుకున్నారనే విషయం గ్రామ పంచాయితీకి తేలాలని అన్నారు. స్థానిక ఎమ్మార్వోకు తెలియకుండా అనుమతులు ఎలా వస్తాయని అయన ప్రశ్నించారు. ఇసుకను స్థానిక అవసరాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, దళారులకు అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. పలివెల గ్రామంలో నీటి కొరత ఉండదని, ఇలాంటి ఇసుక క్వారీలు రావటం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు. ఇసుక రీచ్‌లోకి వెళ్లేందుకు ప్రభుత్వ భూమి నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా రోడ్డు వేయడం జరిగిందని, సదరు రీచ్ పైన చర్య తీసుకొని ప్రభుత్వ భూమి నుండి రోడ్డు తొలగించాలని వారు కోరారు. తక్షణమే ఇసుక రీచ్ పై చర్యలు తీసుకోని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# ఆదివాసీ పోడు భూముల జోలికి వస్తే ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు

**ఫారెస్ట్ అధికారులను జేసిబి,ట్రాక్టర్లను అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బట్టా విజయ్ గాంధీ, నకిరిపేట సర్పంచ్ శర్పా వెంకటేశ్వర్లు**

**జల్ జంగిల్ జమీన్ అనే సిద్ధాంతం తో కొమురం భీమ్ వారసులమై కదులుతామ్.**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 (అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం భూర్గంపహాడ్ లో గత కొన్ని ఏళ్లుగా చేసుకుంటున్న పోడు భూములను అడవి శాఖ అధికారులు ఆ భూముల చుట్టూ కందకం తియ్యటానికి రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరిపేట పంచాయతీ లోని గొపాలపూరం, మా ఆదివాసుల పోడు భూములను ట్రెంచ్ తీయుటకు వచ్చిన అధికారులను పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బట్టా విజయ్ గాంధీ మరియు గొపాలపురం గ్రామ రైతులు, ప్రజలు,గ్రామపెద్దలు,నాయకులు పెద్ద ఎత్తున కలిసి ఫారెస్ట్ అధికారుల ను జెసిబి లను అడ్డుకోవడం జరిగింది. బట్టా విజయ్ గాంధీ మాట్లాడుతూ నకిరిపేట బిటి కు చెందిన గిరిజన భూములన్ని ఎన్నో ఏళ్ళుగా సాగుచేసుకుంటున్న భూమి జోలికి వస్తే ఊరుకునేది లేదని డిమాండ్ చేశారు.పోడు భూముల కోసం ఎంతటి పోరాటం చెయ్యటానికైనా కాంగ్రెస్ పార్టీ తరపున సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోడు వ్యవసాయం చేసుకునే వారి జోలికి అటవిశాఖ అధికారులను ఉసికొల్పొద్దని సుచించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు దాసరి మలుసురి, లకవాత్ బాబు,రైతులు,గ్రామపెద్దలు,తాటీసారయ్య,వర్స రామ కృష్ణ, మెండి జోగయ్య,భుక్య మంజుల,ధరవాత్ విజయ,లకవత్ కళ్యాణి,భుక్య నాగేశ్వరావు,భుక్య శ్రీను,లకవాత్. లక్ష్మి, కారం ముత్తమ్మ, వర్షా రాములమ్మ, ఉష, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనకు విరాళాలు ఇస్తున్న దాతలు



**ములుగు, మార్చి 25 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో బొడ్రాయి ప్రతిస్థాపన మహెూత్సవం లో భాగంగా కీర్తి శేషులు శ్రీమతి శ్రీ చాగర్ల వెంకటమ్మ పాపయ్య గార్ల జ్ఞాపకార్థం (పోచమ్మ తల్లి) విగ్రహం దాత చాగార్ల ఐలయ్య అరుణ దంపతులు బహుకరించడం జరిగిందని గ్రామ ఉపసర్పంచ్ తెల్ల హరిప్రసాద్ తెలిపారు వారిని వారి కుటుంబంను ఆ దేవుడు ఆయురారోగ్యాలతో కలకాలం కాపాడాలని కోరారు వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో మెరుగు రమేష్ మేడిపల్లి మహేందర్ వీరమళ్ళ అశోక్ నాగు వినయ్ బుల్లోజు విమల్ తదితరులు ఉన్నారు ఇంకా ఎవరైనా విరాళాలు ఇవ్వాలనుకుంటే వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వచ్చు అని వారు తెలిపారు

# అనాధ బిడ్డ చదువుకు ఆర్థిక సహాయం అందజేత

**అఖిలేష్ కు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వడ్ల నందు 20,000 అందజేత**



**వికారాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా, పరిగి మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామానికి చెందిన అనాధ అఖిలేష్ చదువుకు టీఆరెస్ పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు వడ్ల నందు ఆర్థిక సహాయం చేసి తన సహాయగుణం చాటుకున్నారు.అన్నిట్లో ముందుడే నాయకులు వడ్ల నందు తన దయ గుణాన్ని మరోసారి చాటుకున్నారు.అన్న ఆపదలో ఉనమంటే ఆదుకునే గుణం కలిగిన వ్యక్తి వడ్ల నందు .అనాధ అఖిలేష్ హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ లో ఉంటూ చదువుకుంటున్నారు.డిగ్రీ పూర్తి అయిన అనంతరం జాతీయ స్థాయి పరీక్షలో ప్రతిభ కనబర్చడంతో ఉత్తరాఖండ్ రాష్ట్రములో ఐసీఎఫ్ఐ బిజినెస్ స్కూల్ లో అడ్మిషన్ సాధించాడు. కోర్స్ చదివేందుకు రూ.80,000 అడ్మిషన్ కోసం అవసరం అవ్వగా,కోర్స్ కోసం రూ.9 లక్షల వరకు అవుతాయని టీఆరెస్ పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు వడ్ల నందు దృష్టికి తీసుకురావడంతో వారి బంధువులను పిలిచి చదువు కోసం రూ.20,000 ఆర్థిక సహాయం చేశారు.దీనికి వడ్ల నందుకు గొట్టిముక్ల ఎంపిటిసి గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

జనం కోసం - మన అక్షరం

అక్షర వెలుగు

www.aksharavelugu.com తెలుగు దిన పత్రిక

# సీసీ డ్రైన్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**వికారాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం లో సీసీ డ్రైన్ పనుల ను స్థానిక శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి చొరవతో పరిగి పుర పాలక సంఘ పరిధి లోగల 12వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా ఆర్టీసీ డిపో ప్రహరీ గోడకు అనుకోని సిసి సైడ్ డ్రైన్ పనులను మున్సి పల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సి లర్ మునీర్ ప్రారం భించారు. ఈ సందర్భ ంగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కు మార్ కౌన్సిలర్ మునీర్ మాట్లాడుతూ పట్టణం లోని అన్ని వార్డులలో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా సైడ్ డ్రైన్, రోడ్లు, వీధి దీపాల పనులను వేగవంతం చేయడం జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు నరేష్ యాదవ్, సమద్, కాలనీవాసులు ఈశ్వరయ్య, కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముస్తాబవుతున్న రామాలయం



**నాగార్జునసాగర్, మార్చి 25 (అక్షర వెలుగు):** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పైలాన్ కాలనీ లోని శ్రీ కోదండ రా మాలయం ను రంగులతో మరింత సుందరంగా ముస్తా బు చేస్తున్నారు పనులు వేగవ ంతంగా జరుగు తున్నాయి ఆ లయాన్ని మరింత సుంద రంగా తీర్చిదిద్దుతున్నారు ఆలయ నిర్వాహకులు కృషి చేస్తున్నారు

### పారదర్శక కౌన్సిలింగ్ ద్వారా

# జిల్లా సివిల్ పోలీసు సిబ్బంది బదిలీలు



**మెదక్, మార్చి 25 (అక్షర వెలుగు):** శుక్ర వారం మెదక్ జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో జిల్లా పరిదిలో పనిచేయుచున్న జిల్లా సివిల్ కానిస్టేబుల్ మొత్తం 70 మంది సిబ్బందికి జిల్లా యెస్.పి శ్రీమతి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ గారు కౌన్సిలింగ్ నిర్వహించి, వారి స్యమస్యలు అడిగి తెలుసుకొని జిల్లా పరిధిలో కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా యెస్.పి, మాట్లాడుతూ..అధికారులతో సమన్వయంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజలతో మంచి సంబందాలను ఏర్పాటు చేసుకుని, ప్రతి ఒక్కరూ నిజాయితీతో పనిచేసి జిల్లాకు, పోలీస్ డిపార్ట్ మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు యెస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.యెస్ మెదక్ డి.యెస్.పి శ్రీ.సైదులు తూప్రాన్ డి.యెస్.పి కిరణ్ కుమార్, సిఐ లు జిల్లా పోలీసు ఉన్నత అధికార్లు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండల కేంద్రంలో పోచమ్మ ,దుర్గమ్మ, అమ్మ వారి ఉత్సవాలలో భాగంగా కుస్తీ పోటీలు నిర్వహించారు



**మెదక్, అందోల్ మార్చి 25 (అక్షర వెలుగు):** నియోజకవర్గం పరిధిలో టేక్మాల్ మండల పరిధిలోని పోచమ్మ దుర్గమ్మ జాతర ఉత్సవాల బాగంగా శు క్రవారం నాడు కుస్తీ పోటీలు నిర్వహించారు. కార్య క్రమానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఇట్టి కుస్తీ పోటీలు కో బారికాయ కిస్తీతో మొదలుకోని 5 తులాల వెండి కడేం కుస్తి వరకూ అంగరంగా వైనవంగ జరిపారు మల్లయోదులు కుస్తీ పట్టడానికి మహారాష్ట్ర, కర్ణాటక, నాందేడ్, నిజామాబాద్, జహీరాబాద్ మెదక్ జిల్లా వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యారు చివరి కుస్తీ ఉద్గిర్ నుండీ వచ్చిన ఫాజల్ కుస్తీ గెలుపొందాదు గెలుపొందిన కుస్తీ పైల్వాన్ కు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా పూల మాల వేసి 5 తులాల వెండి కడెం బహూకరించాడు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయికోటీ సుప్రజ భాస్కర్, ఉప సర్పంచ్. ప్రేమిల తెరాసా పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, ఎంపిటిసి నిమ్మ వాణి రమేష్, మండల నాయకులు సలీమ్. సిద్దయ్య, గోవిందచారి, కీషన్, సాయిలు, సత్యం సుధాకర్, యాదయ్య, రాములు, సాయిరెడ్డి పొలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో ఫ్రెండ్స్ మెకానికల్ యూనియన్ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలంలో హెడ్ క్వార్టర్ మార్కెట్లోని మెకానిక్‌లు అందరూ కలిసి ఒక సంఘాన్ని ఏర్పరుచుకున్నారు. అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా కానమోనీ వెంకటేష్, కార్యదర్శి శ్రీరాములు కోశాధికారి జావిద్ అందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చారు. ప్రతి ఆదివారం రోజు యాచారంలో సెలవు దినంగా ప్రకటించడం జరుగుతుందని, దీన్ని దిక్కరించి ఏ ఒక్క మెకానిక్ షాపుతీసి పనిచేసినా, 5000 రూపాయల జరిమానా జమ కట్టవలెనని సంఘము నిర్ణయించినది. సంఘము నియమ నిబంధనలు పాటించని మెకానిక్‌లకు 10 వేల రూపాయల జరిమానా విధించబడుతుందని ఉపాధ్యక్షులు వెంకటేష్ ప్రకటనలో తెలిపారు.

# వంట గ్యాస్, ఇంధన, విద్యుత్, బస్ ధరలు పెంచుతూ ప్రజలపై అధిక భారం మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించిన

### మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మి

### అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**ములుగు, మార్చి 25 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో పెంచిన ఇంధన, వంట గ్యాస్, విద్యుత్, బస్ ధరలకు నిరసన తెలియజేస్తూ బైట్ ధర్నా కార్యక్రమం ఏర్పాటుచేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళ జిల్లా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మి గారు హాజరయి జాతీయ రహదారిపై బైటాయించి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి గారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోబూచులాటలో ప్రజలు పావులుగా మారారని, ప్రజలపై అధిక భారం మోపుతూ సామాన్యుడికి బ్రతకడమే భారంగా చేస్తున్నారని అన్నారు. ఒక పక్క కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్, పెట్రోల్ మరియు డీజిల్ ధరలను పెంచి పేదల జేబుకు చిల్లులు వేయగా అడ్డుకోవాల్సిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ మరియు బస్ ధరలను పెంచి సామాన్యుడి జీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నారని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరు కలిసి తోడు దొంగల్లా మారి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి కొరకు పోటీ పడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దోచుకోవడంలో పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలారా మేల్కొనండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2014 మార్చిలో వంట గ్యాస్ ధర 410 రూపాయలు, పెట్రోల్ ధర 70 రూపాయలు, డీజిల్ ధర 50 రూపాయలు ఉండేదని, ఈ ఎనిమిది ఏండ్ల పాలనలో ధరలు ఆకాశాన్ని అంటాయని సగం కంటే ఎక్కువగా పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇండ్లు, ఫీజ్ రీ-ఇంబార్సుమెంట్, రాజీవ్ యువ కిరణాలు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జలప్రభ, రాయితీ విత్తనాలు, ఎరువులు, రాయితీ రుణాలు, పంట రుణాలు, పంట రుణమాఫీ, ఉచిత వైద్య సేవలు, మోడల్ స్కూళ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్, ఉపాధి అవకాశాలు, ఉద్యోగ నోటిఫికేషన్, వ్యవసాయ రంగం అభివృద్ధి, కరకట్టలు, ప్రాజెక్టులు, జలయజ్ఞం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు, 104,108 ఎమర్జెన్సీ సేవలు, పోడు భూముల చట్టం, పోడు భూములకు హక్కు పత్రాలు, భూ సేకరణ చట్టం, రాజభరణాల ముద్ర, బ్యాంకుల జాతీయం, సిర్ఫ్ ఉద్యోగులకు సరైన వేతనం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరైజ్, ఉద్యోగాలలో ఎస్సి, ఎస్టీ ప్రమోషన్స్, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రైల్వే ఉద్యోగ నోటిఫికేషన్లు, గ్రూప్ ఉద్యోగాలు, సాంకేతిక రంగ అభివృద్ధి, కంప్యూటర్ జ్ఞానాన్ని అందించడం వంటి అత్యున్నత పథకాలతో పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధన ధరలు, విద్యుత్, బస్ ధరలు కాకుండా నిత్యవసర ధరలు పెంచి సామాన్యుడి బ్రతుకు భారంగా చేస్తున్నాయి. ప్రజల కోసం ప్రభుత్వాలు పని చేయాలి కానీ, ప్రజలను దోచుకుతింటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రతుకుతున్నాయని అన్నారు. ఇప్పటికి అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక భారం మోపకుండా వెంటనే పెంచిన ఇంధన ధరలను, పెంచిన విద్యుత్, బస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున సీతక్క గారితో పాటు పోరాటానికి మేమంతా సిద్ధం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షురాలు పోలేబోయిన సృజన, జెట్టి సోమయ్య, పాశం మాధవరెడ్డి, సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, కట్ల జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, దేపాక కృష్ణ, పంగ శ్రీను, మిరియాల యాదగిరి రెడ్డి, సింగపురం కృష్ణ, ఏనుగు సునీత, తిప్పారపు రాజబాబు, దల్లి భుజంగరావు, బొల్లు కుమార్, ధీకొండ భరత్, పెరుమయ్య, జాటోత్ చంద్రకాంత్, శశిరేఖ, జయమ్మ, రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, దేవరపెల్లి మల్లారెడ్డి, లుకాస్, జంపాల చంద్రశేఖర్, తండా కృష్ణ, కోరం రామ్మోహన్, పోతరాజు, రేగా కృష్ణ, గోపిదాసు రజిత, ఏనుగు సునీత, సాంబలక్ష్మీ, అనసూర్య, మానస, సరోజన, అరుణ, రమ, శ్రీలక్ష్మి, లక్ష్మీ, భారతమ్మ, విజయ, రోజా, సుధ, పులుసం లక్ష్మీ, ఉష, మద్దినేని వినయ్, దాసరి సాహిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని సిపిఎం రాస్తారోకో




**ములుగు, మార్చి 25 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 163 జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము యూనిట్ కు 50 పైసలు చొప్పున పెంచలేదని పేర్కొన్నారు గత తెలుగుదేశం హయాంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో సుదీర్ఘంగా పోరాటం చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారని నేడు కూడా పేదలపై 25 శాతం అధికంగా వేస్తున్నారని పేర్కొన్నారు ఇప్పటికే గ్యాస్ పెట్రోల్ ధరలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతుంటే విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్ని మరింత ఇబ్బందుల్లోకి నెట్టింది అని పేర్కొన్నారు పెరిగిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని లేనియెడల భవిష్యత్తులో బషీర్బాగ్ తరహా పోరాటం నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి పొదిల చిట్టిబాబు గుండు రామస్వామి గుండు సత్యనారాయణ కాప కోటేశ్వరరావు అంబాలా మురళి సామ చంద్రారెడ్డి రాజు లెనిన్ లెనిన్ బిక్షం తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్




**వట్టిపల్లి,మార్చి 25 (అక్షర వెలుగు):** వట్టిపల్లి మండలంలోని బుడ్డాయి పల్లి గ్రామంలో తెలంగాణ దళిత బంధు పథకం ప్రారంభోత్సవ కార్య క్రమం జరిగింది ఇం దులో శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ గారు భూమి పూజ చేసి అనంతరం లబ్ధిదారులకు పోజింగ్ లెటర్స్ ఇవ్వడం జరిగింది.ఇందులో బుడ్డాయి పల్లి సర్పంచ్ పద్మారావు ఎంపీటీసీ నవీన సదానందం పిఎసిఎస్ చైర్మన్ వినోద్ గౌడ్ డి పి ఓ వెంకటేష్ ఆర్డీవో జాన్ విక్టర్ ఎంపీపీ కృష్ణవేణి కమిటీ చైర్మన్ వీరారెడ్డి మైనారిటీ శాఖ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ ఎం పి డి ఓ యూసుఫ్ సోషల్ మీడియా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ దళిత బంధు లబ్ధిదారులు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని బహిరంగ లేఖ

### తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మల్యాల మురళీధర్ గుప్త




**హైదరాబాద్, 25 మార్చి (అక్షర వెలుగు):** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు ఇచ్చే విధంగా, కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులు అన్ని మార్చి 31 లోగా మంజూరు చేయాలని తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మురళీధర్ గుప్తా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షన్ వేతనాలు ప్రతి నెల ఒకటో తేదీ నుండి 12వ తేదీ వరకు దశలవారీగా వేర్వేరు తేదీల్లో విడుదల చేస్తూ వేతనం కొరకు ప్రతినెల ఎదురు చూడాల్సిన దుస్థితి మన బంగారు తెలంగాణ రాష్ట్రంలో నేడు పరిస్థితులు నెలకొన్నాయని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ కొరకు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని, ఇది సరైన విధానం కాదని, సకాలంలో ఒకటో తేదీ లోపు వేతనాలు చెల్లించాలని అన్నారు. గతంలో ఉద్యోగులకు ఆఖరి పని దినాల రోజు వేతనం పొందే వారిని నెల ఆఖరి రోజు సెలవు వస్తే అంతకు ముందు రోజు జీతాలు చెల్లించే వారని తెలిపారు. వేతన జీవులు ప్రతినెల వారి వేతనం నుండి జిపిఎఫ్ లో జమ చేసుకున్నటువంటి సొమ్ములు అత్యవసరాల కొరకు సరైన సమయంలో అందక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా పిఆర్సి బకాయిలు సరెండర్ లీవ్ మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర బిల్లుల చెల్లింపు నెలల తరబడి జాప్యం జరగడం వల్ల ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారు. కాబట్టి ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లును మార్చి 31లోగా మంజూరు చేయాలని ఉద్యోగాల పక్షాన తెలంగాణ ప్రజల పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ అయనాల కృష్ణ రావు, ప్రధాన కార్యదర్శి ఎం.ఎ సత్తార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# యూపి సిఎంగా యోగి ఆదిత్యనాథ్ ప్రమాణం

### ఉప ముఖ్యమంత్రులుగా బ్రిజేష్ పాఠక్, కేశవ్ ప్రసాద్ మౌర్య

### మొత్తం 52మంది మంత్రులతో ప్రమాణం చేయించిన గవర్నర్

### హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, ఇతర ముఖ్యమంత్రులు

**లక్నో, మార్చి 25 (అక్షర వెలుగు):** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ శుక్రవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. విజయవంతంగా ఐదేళ్ల పాలన పూర్తి చేసిన ఒక ముఖ్యమంత్రి వరుసగా రెండోసారి మళ్లీ ప్రభుత్వ పగ్గాలను చేపట్టడం గత 37 ఏళ్లలో ఇదే ప్రథమం. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా స్టేడియంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని మోదీతో సహా కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, సాధుసంతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ చేత గవర్నర్ ఆనంది బెన్ పటేల్ ప్రమాణస్వీకారం చేయించారు. ఉప ముఖ్యమంత్రులుగా బ్రిజేష్ పాఠక్, కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రమాణ స్వీకారం చేశారు. యోగి ఆదిత్యనాథ్ 52 మందిని తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హర్యానా సీఎం ఎల్ఎల్ ఖట్టర్, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్, అసోం సీఎం హిమాంత బిస్వా శర్మ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూ పేంద్ర పటేల్, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ తదితరులు హాజరయ్యారు. మంత్రులుగా కేబినేట్ ర్యాంకులో కేశవ్ ప్రసాద్ మౌర్య (ఉప ముఖ్యమంత్రి), బ్రిజేష్ పాఠక్ (ఉప ముఖ్యమంత్రి), సూర్య ప్రతాప్ షాహి, సురేష్ కుమార్ ఖన్నా, స్వతంత్ర దేవ్ సింగ్, బేబీ రాణి మౌర్య, లక్ష్మీనారాయణ చౌదరి, జయవీర్ సింగ్, ధర్మపాల్ సింగ్, నంద్ గోపాల్ గుప్తా, భూపేంద్ర సింగ్ చౌదరి, అనిల్ రాజ్‌భర్, జితిన్ ప్రసాద, రాకేష్ సచన్, అరవింద్ కుమార్ శర్మ, యోగేంద్ర ఉపాధ్యాయ్, ఆశిష్ పటేల్, సంజయ్ నిషద్ ప్రమాణం చేశారు. ఇక .సహాయ మంత్రులు (ఇండిపెండెట్ చార్జి)నితిన్ అగర్వాల్, కపిల్ దేవ్ అగర్వాల్, రాజేంద్ర జైశ్వాల్, సందీప్ సింగ్, గులాబ్ దేవి, గిరీష్ చంద్ర యాదవ్, ధర్మవీర్ ప్రజాపతి, అసిం అరుణ్, జేపీఎస్ రాథోడ్, దయాశంకర్ సింగ్, నరేంద్ర కష్యప్, దినేష్ ప్రతాప్ సింగ్, అరుణ్ కుమార్ సక్సేనా, దయాశంకర్ మిశ్రా దయాళు.సహాయ మంత్రులుమయాంకేశ్వర్ సింగ్, దినేష్ ఖటీక్, సంజీవ్ గాండ్, బల్దేవ్ సింగ్ ఒలేఖ్, అజిత్ పాల్, జశ్వంత్ సైని, రాంకేష్ నిషద్, మనోహర్ లాల్ మన్ను కోరి, సంజయ్ గాంగ్వార్, బ్రిజేష్ సింగ్, కేపీ సింగ్, సురేష్ రహి, సోమేందర్ తోమర్, అనూప్ ప్రధాన్ వాల్మీకి, ప్రతిభా శుక్లా, రాకేష్ రాథోర్ గురు, రజనీ శర్మ, సతీష్ శర్మ, డానిష్ అజాద్ అన్సారీ, విజయ్ లక్ష్మి గౌతమ్ ప్రమాణం చేశారు.

# చైనా విదేశాంగశాఖ మంత్రితో జైశంకర్ చర్చలు

### ఒప్పందాలకు విరుద్ధంగా సరిహద్దుల్లో భారీగా దళాలు

### చైనాతో సంబంధాలు అంత మెరుగ్గా లేవన్న విదేశాంగ మంత్రి

**న్యూఢిల్లీ, మార్చి 25 (అక్షర వెలుగు):** భారత్-చైనా మధ్య సంబంధాలు ప్రస్తుతం సాధారణ స్థితిలో లేవని విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ శుక్రవారం చెప్పారు. 1993-96 మధ్య కాలంలో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలకు విరుద్ధంగా సరిహద్దుల్లో భారీగా దళాలు ఉన్నాయన్నారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో సమావేశం అనంతరం జైశంకర్ మీడియాతో మాట్లాడారు. తూర్పు లడఖ్ వివాదంపైనా, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో ఏర్పడిన సంక్షోభంపైనా చర్చించామన్నారు. అరమరికలు లేకుండా, నిజాయితీగా చాలా ముఖ్యమైన ఎజెండాపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. 2020 ఏప్రిల్‌లో చైనా చర్యల వల్ల దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించామని చెప్పారు. ఈ అంశంపై మన మనోభావాలను నిజాయితీగా తెలియజేసినట్లు తెలిపారు. సాధారణ సంబంధాల పునరుద్ధరణ జరగాలంటే, సరిహద్దుల్లో సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ జరగవలసిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితి 'పని జరుగుతోంది' అన్నట్లు అనుకున్నదాని కన్నా నెమ్మదిగా సాగుతోం దన్నారు. వాస్తవాధీన రేఖ వద్ద సైనిక దళాల ఉపసంహరణ పూర్తి కావడం అవసరమని చెప్పారు. ఈ ప్రక్రియను మరింత ముందుకు చురుగ్గా తీసుకెళ్ళవలసి ఉందన్నారు. భారీగా సైన్యాన్ని మోహరించినంత వరకు సరిహద్దు పరిస్థితి సాధారణ స్థితికి రాబోదన్నారు. ఇప్పటికీ ఘర్షణ ప్రాంతాలు ఉన్నాయన్నారు. పాంగాంగ్ సో సహా కొన్ని ఘర్షణ ప్రాంతాల్లో సమస్యను పరిష్కరించుకోవడంలో పురోగతి సాధించినట్లు తెలిపారు. దీనిని ఏ విధంగా ముందుకు తీసుకెళ్ళాలనేదానిపై నేడు చర్చించామన్నారు. ఇరు దేశాల మధ్య 15 విడతల చర్చలు జరిగాయని తెలిపారు. క్వాడ్ (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) దేశాల సమావేశం గురించి వాంగ్ యీతో చర్చించలేదని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్, ఉక్రెయిన్ సహా ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ఈ సమావేశం దోహదపడిందన్నారు. ఘనిస్థాన్ విషయంలో భారత దేశ వైఖరి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం 2593కు అనుగుణంగా ఉంటుందని చెప్పారు. ఉక్రెయిన్ విషయంలో తమ దృక్పథాన్ని, వైఖరిని తెలియజేశామని, అయితే దౌత్యం, చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇరువురం అంగీకరించామని చెప్పారు. చైనాలో చదువుతున్న విద్యార్థులు అనుభవిస్తున్న ఇబ్బందుల గురించి వాంగ్ యీతో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. కోవిడ్ ఆంక్షల సాకుతో మన దేశ విద్యార్థులను తిరిగి చైనాకు రానివ్వడం లేదన్నారు. అనేకమంది భవిష్యత్తుకు సంబంధించిన అంశమైనందువల్ల ఎటువంటి వివక్ష లేకుండా చైనా తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. దాదాపు రెండేళ్ళ క్రితం తూర్పు లడఖ్‌లో ఇరు దేశాల సైన్యాలు బాహాబాహీకి దిగిన తర్వాత ఉన్నత స్థాయి దౌత్య చర్చలు జరగడం ఇదే తొలిసారి.

# టెట్‌కు బిఇడి విద్యార్థులు కూడా అర్హులే

### ఎప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపులు

**హైదరాబాద్, మార్చి 25 (అక్షర వెలుగు):** టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావడంతో ఈయేడు చదువుతున్న విద్యార్థులకు కూడా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 12వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పేపర్ 1, పేపర్ 2కు కలిసి దరఖాస్తు రుసుంను రూ. 300గా నిర్ణయిం చారు. ఒక పేపర్‌కు దరఖాస్తు చేసుకున్న ఇదే రుసుం వర్తించనుంది. ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసేటప్పుడు అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, స్టేట్, మొబైల్ నంబర్ తప్పనిసరి. ఆన్‌లైన్ పేమెంట్‌కు చివరి తేదీ ఏప్రిల్ 11. పేమెంట్ అయిన తర్వాత జర్నల్ నంబర్ వస్తోంది. ఈ నంబర్‌తో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకో వచ్చు. ఇక బీఈడీ, డీఈడీ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులు కూడా టెట్ రాసుకునేం దుకు అవకాశం కల్పించారు. 2017 టెట్ సిలబస్ ప్రకారమే ఈ సారి పరీక్షలు నిర్వహించ నున్నారు. హెల్ప్ డెస్క్ సేవలు మార్చి 26 నుంచి జూన్ 12వ తేదీ వరకు అందుబాటులో ఉండనున్నాయి. జూన్ 12న టెట్ నిర్వహించి, 27న ఫలితాలు విడుదల చేయనున్నారు. జూన్ 6 నుంచి టెట్ హాల్ టికెట్స్‌ను సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వెబ్‌సైట్‌లో టెట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను పొందుపరిచారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com